జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | మంగళవారం 2 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 120 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com






# బాల్కొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్,తెలంగాణ పబ్లిక్ స్కూల్ డుళ్లేనా?

**ప్రజా జ్యోతి,బాల్కొండ జూన్ 1మార్పు** కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోగానే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యా వికాసం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం ఏమిటని వెంటనే బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేసారని కానీ నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు
తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం పట్ల
బాల్కొండ సీనియర్ సిటిజెన్ రిటైర్డ్ రీజినలా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, ఎన్. సి. సి (ఆర్మీ) వింగ్ ప్రథమ అధికారి రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానికుల సంతకాలతో కూడిన వినతి పత్రంలో బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేయాలని కోరారు.
బాల్కొండ లో మోడల్ స్కూల్ మూడు వైపులా పై రెండు విద్యాసంస్థలకు అనువైన ప్రభుత్వ స్థలం ఉందని,ఈ భూముల్ని కొందరు ఆక్రమిస్తు వ్యసాయ భూములుగా మర్చి వేస్తున్నారని ఇట్టి భూముల్లోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేయాలని నర్సింగ్ రావు పంపిన వినతి పత్రంలో కోరారు.అందరూ ఏం. ఎల్. ఏ. లు యోదాను యోధులే నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రం నుండి యోధాను యోధులైన స్వర్గీయ



అర్గుల రాజారాం, సుశీల రాజారాం గడ్డం, (కాంగ్రెస్) మధుసూదన్ రెడ్డి(టి.డి.పి) కేఆర్ సురేష్ రెడ్డి (కాంగ్రెస్)నుండి మూడు సార్లుగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా కూడా పని చేసారు.ప్రశాంత్ రెడ్డి (టి.అర్. ఏస్)రెండు సార్లు ఏం.యెల్.ఏ గా ఎన్నికై గతంలో బి.అర్.ఏస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా బాల్కొండ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహించటం విశేషం.ఇది ఇలా ఉండగా బాల్కొండ యం. ఎల్. ఏ గ పోటీచేసిన స్వల్ప మేజారిటీ తో ఓడిపోయినా ముత్యాల సునిల్ బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రతినిత్యాం వహిస్తూ ప్రభుత్వ తరపున అనేక ప్రజా సమస్యలు తీరుస్తూన్నారు. పైగా రాష్ట్ర కనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ గ ఈరవత్రి అనీల్ కూడా బాల్కొండ మండలం కిసాన్ నగర్ కు చెందిన వారూ కావటం విశేషం,వీరు ఇద్దరూ ప్రభుత్వంలో ఉండి కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను బాల్కొండ నియోజక వర్గ కేంద్రానికి మంజూరి చేయించడంలో పూర్తిగా విఫలం అయ్యారని బాల్కొండ నియోజక వర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు.దేశ స్వాతంత్రం నుండి బాల్కొండకు బస్టాండ్ లేదు పేరుకే బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం దేశ స్వాతంత్రం నుండి బాల్కొండ లో లేదు. ప్రయాణికులు రోడ్డు ప్రక్కనే నిలుచుని వివిధ ప్రాంతాలకు వేళ్ళు చున్నారు. బాల్కొండ కు నూతన బస్టాండ్ ను 25-02 -1991 పూర్వపు రోడ్లు భవనాల శాఖ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి ప్రారంభించారు.అప్పట్లో బాల్కొండ ఏం.యెల్. ఏ గా కే.ఆర్. సురేష్ రెడ్డి ఉన్నారు. బాల్కొండ బస్టాండ్ ప్రారంభించిన వారం రోజుల్లోనే బస్సులు బస్టాండ్ లోకి రావడం ఆగిపోయాయి,ఆ వారం లోనే కొందరు దోశీగలు బస్టాండ్ లోని బెంచీలు ఎత్తుకెళ్లారు, ప్రస్తుతం ఈ బస్టాండ్ ప్రేమికులతో పాటు మందు బాబులకు అడ్డాగా మారిపోయింది.

# నల్లమల అడవుల్లో పురావస్తు శాఖ సర్వే - మా బాల్కొండ లో సర్వే సంగతి ఏమిటి ?

**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 1** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నల్లమల అడవుల్లో పురావస్తు శాఖ సర్వే చేయనుంది. సాంస్కృతిక వారసత్వ సంపదను వెలికితీయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు.బాగానే ఉంది, కానీ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో కూడా అనేక చరిత్రాత్మక కట్టడాలు భూ అబతర్భాగంలో ఉన్నాయి వీటిపై తెలంగాణ ప్రభుత్వం భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ ) కు లేఖ వ్రాయాలని అల్లకొండ (బాల్కొండ) ఖిల్లా పరిరక్షక సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు బుసం సత్యనారాయణ,కార్యనిర్వాహా
అధ్యక్షులు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు సోమవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా వారూ వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వశీ కూడా నిజామాబాదు జిల్లా పూర్వ అల్లకొండ ఖిల్లా (1059) అంతర్భాగంలో శితిలామై పోతున్న కట్టడాలపై సర్వే ఎందుకు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు.అల్ల కొండ (బాల్కొండ) లో కూడా ఈ పరిశోధనల ద్వారా భవిష్యత్తులో



ఎకో-టూరిజం అభివృద్ధికి సరికొత్త అవకాశాలు లభిస్తాయని వారూ ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో మాజీ ఆర్మీ జవాన్ ఖిల్లా చౌకిదార్ గ పనీ చేసినప్పుడు భారీ వర్షలకు పూర్వపు నాణ్యలు లభించా యని,పూర్వం ఫిరంగీలల్లో వాడిన మందు గుండు రాయు (01)బంతి తో పాటు మట్టి పాత్రలు (02) భారీ వర్షాలకు ఖిల్లాలో లభించడంతో వాటిని తెలంగాణ వారసత్వ సంపద కార్యాలయంలో తేదీ 21-11-2024 రోజున అదించడం జరిగిందని వారూ గుర్తు చేసారు.బాల్కొండ ఖిల్లా లో పరి షోదన చేస్తే కాకతీయుల గణపతి దేవుల శాతవాహనుల కాలం, సంప్రదాయాలు, భూ అంతర్భాగంలో సొరంగ మార్గాలు (ప్రాచీన రవాణా మార్గాలు) ఆది మానవుల జీవన విధానాలపై ఎంతో కీలకమైన సమాచారాన్ని లభించే అవకాశాలు ఉన్నాయని వారు వివరించారు.కావున తెలంగాణ ప్రభుత్వం (ఏఎస్ఐ) సర్వే ద్వారా మరుగున పడిపోయిన తెలుగు వారి వైభవం,ప్రాచీన చరిత్ర ప్రపంచానికి తెలిసే అవకాశం ఉంది.ఖిల్లాలో చారిత్రక ఆనవాళ్లు మరింత బయటపడే అవకాశం ఉందని వారు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేస్తుంన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో పేదల కల సాకారం--

## 'గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల జూన్ 1:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలలు నెరవేరుతున్నాయని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఏర్గట్ల మండలంలోని తాళారాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించిన గృహాల



గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణల కుటుంబ సభ్యులు, లావణ్య, ఖడ్గం ప్రమీలల నూతన గృహాలను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా కొనసాగిస్తోందన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, జిల్లా జనరల్ సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు

---

## అక్రమ ఇసుక మాఫియాపై చీతా ఫోర్స్ ఉక్కుపాదం

తడపాకల పెద్దవాగులో జేసీబీ, నాలుగు ట్రాక్టర్లు స్వాధీనం

**ప్రజాజ్యోతి ,ఏర్గట్ల, జూన్ 1:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు సి.సి.ఎస్ ఏసీపీ ఇన్‌చార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ బృందాలు అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి.
ఈ నేపథ్యంలో సోమవారం ఎరుగట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తడపాకల పెద్దవాగు ప్రాంతంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో చీతా ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. దాడిలో అక్రమ ఇసుక తవ్వకాలకు వినియోగిస్తున్న ఒక జేసీబీ యంత్రంతో పాటు నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.
ప్రకృతి వనరులను అక్రమంగా దోచుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్న వారిపై





చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం ఏర్గట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా కార్యకలాపాలపై నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక దృష్టి సారించిందని అధికారులు తెలిపారు. పర్యావరణానికి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బాల్కొండ ప్రభుత్వ బడుల్లో ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో కొత్తగా నర్సరీ,ఎల్కేజీ,యూకేజీ తరగతులు ప్రారంభం

**ప్రజా జ్యోతి,బాల్కొండ జూన్ 1** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించేందుకు అనుమతించింది.అందులో బాల్కొండ మండలానికి నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు అయ్యాయని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.అవి ప్రాథమిక పాఠశాల చిట్టాపూర్ మరియు ప్రేమ్ నగర్, ప్రాథమిక పాఠశాల జలాల్పూర్, ప్రాథమిక పాఠశాల బస్సు మరియు ప్రాథమిక పాఠశాల వన్నెల్( బి) తో బాటు నాగపూర్ లో కూడా కొనసాగుతుందని ప్రతి పాఠశాలకు రూ. లక్ష మౌలిక వసతుల నిధిని కేటాయించడంతో పాటు ప్రత్యేక ఇన్‌స్ట్రక్టర్లను,ఆయాలను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని, ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల భారం నుంచి తల్లిదండ్రులకు ఉపశమనం కలగించడం కోసం ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు పెంచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు అని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్ కిరణ్



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 1** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు డిచ్పల్లి మండలం ఘన్పూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఘన్పూర్ గ్రామ సర్పంచ్ కిరణ్. డిసిసి సెక్రెటరీ డాక్టర్ షాదుల్లా, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ. ఉప సర్పంచ్ బాబా గంగి భూపతి రాజేందర్ దేవేందర్ హరీష్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రమేష్. సాయినాథ్. సురేష్ బండి లక్ష్మి గ్రామ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఘన్పూర్ గ్రామం తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల తరలింపు రద్దుకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**రుద్రూర్,జూన్ 1(ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండలంలోని అక్బర్‌నగర్ లో ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను జగిత్యాల ప్రాంతానికి తరలించే ప్రతిపాదనను రద్దు చేయించడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కు గ్రామస్తులు, విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్



రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.అలాగే కళాశాలలో ప్రస్తుతం ఉన్న 40 సీట్ల పరిమితిని పెంచి 80 సీట్లకు విస్తరించడంతో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని గ్రామస్తులు,విద్యార్థులు,మండల,జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అక్బర్‌నగర్ గ్రామ సర్పంచ్ ముదునూరి సీతారామరాజు,జహీరాబాద్ పార్లమెంటరీ దిశా సభ్యులు నడిపింటి నగేష్,మాజీ సర్పంచ్ రామగౌడ్,ఉపసర్పంచ్ శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాయిలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రజాక్,కాంతారావు, థామస్,లక్ష్మణ్,మహమ్మద్, ఫాహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఎంవిఐ గా అశ్వంత్ కుమార్..

**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 01** బోధన్ నూతన ఎంవిఐ గా అశ్వంత్ కుమార్ సోమవారం నియామకమాయ్యారు. ఇదీ వరకే ఎంవిఐ గా ఉన్న శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల కు బదిలీ కావడంతో అశ్వంత్ కుమార్ బోధన్ ఎంవిఐ గా నియమితులయ్యారు. అశ్వంత్ కుమార్ గతంలో ఆదిలాబాద్ పనిచేసి ఇప్పుడు బోధన్ కు బదిలీ పై వచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్ రూప సతీష్

**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్** 1 డిచ్పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూపాసతీష్ ఉప సర్పంచ్ క్రాంతి కుమార్, స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాహసిల్దార్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి కిరణ్, జిపిఓ ప్రకాష్, ఆరెపల్లి స్వప్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంబడి పెద్ద నరసయ్య, గుండ పావురాజ్, నవీన్, చిరంజీవి సురేష్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



## బోధనా ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి.9. దరఖాస్తులు వచ్చాయి..

**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 01 :** బోధన్ డివిజన్ ప్రజావాణి కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎం.విజయ కుమారి డివిజన్ స్థాయి అధికారులతో కలిసి సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. భూ సమస్యలు, ఆసరా పెన్షన్, పెండింగ్ బిల్లులు, ఇసుక రవాణా, నిజాం సాగర్ కెనాల్ నీటి సమస్య, ఉద్యోగ సమస్య, మొదలుకొని, 8 ఫిర్యాదులు నమోదు అయినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 2 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 120 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI No. TELTEL/2010/35558
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ర్యాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం



**40 నిరుపేద కుటుంబాలకు నూతన గృహాల అందజేత**

**పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం:**

# బాల్కొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ దుల్లేనా?



**మార్పు** కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోగానే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యా వికాసం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం ఏమిటని వెంటనే బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేసారని కానీ నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తో పాటు
తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి కాకపోవడం పట్ల బాల్కొండ సీనియర్ సిటిజెన్ రిటైర్డ్ రీజినలా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్, ఎన్. సి. సి (ఆర్మీ) వింగ్ ప్రథమ అధికారి రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానికుల సంతకాలతో కూడిన వినతి పత్రంలో బాల్కొండ కు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరి చేయాలని కోరారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

**ఇందిరమ్మ ఇండ్ల పేరిట తరలింపు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. మండలంలోని నిజాంపూర్ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక అక్రమంగా తరలించడం గమనార్హం. కొన్నిరోజులుగా నిజాంపూర్ వాగులో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ఇందిరమ్మ ఇండ్ల పేరిట ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తున్నారు.ఇఖఅఇ వాగు నుంచి ఇసుకను ఉదయం నుంచి సాయంత్రం వరకు తరలిస్తున్నా, సంబంధిత అధికారులు కనీసం ఇటు వైపు కన్నెత్తి సైతం చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. నిజాంపూర్ వాగులో అనధికార పాయింట్ ద్వారా అక్రమార్కులు ఇసుక దందా సాగిస్తున్నారు.రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇసుక అక్రమ రవాణాపై స్థానిక తహసీలార్ద్ వెంకటరమణను వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులో లేరు.



## ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల జారీలో అధికారుల వేధింపులు

## ఆపాలి -- పాత నిబంధనలతో ఇబ్బంది పెడితే సహించేది లేదు పస్క నర్సయ్య

**నిజామాబాద్ ప్రజాజ్యోతి జూన్ 1** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో విద్యార్థులు, యువత నూతన కుల ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతుంటే, క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు లేనిపోని నిబంధనలు పెడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం దరఖాస్తు ప్రక్రియను సరళీకరించి, దరఖాస్తుదారుడి స్వయం ధ్రువీకరణ ఉంటే సరిపోతుందని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ... కొంతమంది అధికారులు మాత్రం పాత పద్ధతుల్లో గెజిటెడ్ అధికారుల, ప్రభుత్వ ఉద్యోగుల సంతకాలు, నోటరీలు కావాలంటూ నిరుపేద విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసిక వేదనకు గురిచేస్తున్నారు. మీసేవ సిటిజన్ చార్టర్ ప్రకారం విద్యార్థి ఆధార్ కార్డ్, స్కూల్ బోనఫైడ్/టీసీ మరియు కుటుంబ సభ్యుల పాత సర్టిఫికెట్లు ఉంటే సరిపోతుంది. గెజిటెడ్ సంతకాలు తప్పనిసరి కాదనే నిబంధన ఉన్నా,



దరఖాస్తులను తిరస్కరించడం లేదా నిలిపివేయడం చట్టవిరుద్ధం. ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తున్న తరుణంలో రాబోయే విద్యా సంవత్సరం, ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు లక్షలాది మంది విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు అత్యవసరం. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకూడదు. జిల్లా కలెక్టర్ గారు మరియు రెవెన్యూ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, దరఖాస్తుదారులను అనవసరంగా ఇబ్బంది పెట్టకుండా నిర్ణీత గడువు లోగా డిజిటల్ సంతకంతో కూడిన సర్టిఫికెట్లు జారీ అయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, నిరుపేద దళిత విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే అధికారుల తీరు మారకపోతే, బాధితుల తరపున ఆగ్రహాన్ని సేవిచుడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము.

# ప్రతి పేదవాని సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

లబ్ధిదారులకు ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందం
గృహప్రవేశం చేయించి కొత్త బట్టలు పెట్టిన ఎమ్మెల్యే
ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు
జిల్లా కలెక్టర్ తో పాటు పాల్గొన్న ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి
ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ లో రూరల్ నియోజకవర్గం టాప్
అభినందనీయం రూరల్ నియోజకవర్గంలో మొత్తం 2655 ఇండ్లు మంజూరు 98 శాతం గ్రౌండింగ్ పూర్తి
అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

రెండవ విడతలో మరిన్ని ఇండ్లు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో భాగంగా మోపాల్ మండలం కులాస్పూర్ గ్రామంలో సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాన్ని సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పాల్గొన్నారు . ఈ సందర్భంగా తొలుత లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు చేయించారు. దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తంచేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే కు బొట్టు పేటీ ఘన స్వాగతం పలికారు. సొంతింటి కల నెరవేర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఈరోజు దాదాపు లక్ష ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం చేయడం జరిగిందని అందులో భాగంగానే నిజామాబాద్ రూరల్



నియోజకవర్గంలో దాదాపు 1000 ఇండ్లు గృహప్రవేశం చేయడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో 2655 ఇండ్లు మంజూరు కాగా 98 శాతం గ్రౌండింగ్ పూర్తి చేసుకొని జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. అటు కులస్పూర్ గ్రామంలో 45 ఇండ్లు మంజూరు చేయగా అందులో 44 గ్రౌండింగ్ పూర్తి అయ్యాయని రెండవ విడతలో సైతం అర్హులైన వారికి మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అంతిమంగా ఎవరు కూడా ఇండ్లు లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో రైతుల వద్దకే వెళ్లి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కానీ ఇక్కడి బీజేపీ నాయకులు కేంద్రం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చేలా అనవసరపు కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర కల్లిగీత కార్మిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి , పార్టీ మండల అధ్యక్షులు మోపాల్ సాయిరెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు జలందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మాజి నరేష్, హన్మండ్లు, హమీద్ కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఐకేపీ వివోఏ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

ఎమ్మెల్యే ను కలిసిన ఐకేపీ వివోఏ జిల్లా కమిటీ
నిరవధిక సమ్మె విరమించి.. ఎమ్మెల్యేకు వినతి
సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేసిన వివోఏ లు




**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి) జూన్ 1** ఐకేపీ వివోఏ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ ఐకేపీ వివోఏ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. ఎచీ+టా జిల్లా అధ్యక్షులు సుమన్ నేతృత్వంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. గత కొన్నిరోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెను విరమించి వారి డిమాండ్లను గురించి ఎమ్మెల్యే కు వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషించే ఐకేపీ వివోఏ ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. సమాన పనికి సమాన వేతనంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని విన్నవించగా .. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సమస్యల పై పోరాటం చేయడం హక్కు అని తెలిపిన ఎమ్మెల్యే.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా విధులకి ఆటంకం లేకుండా చేపట్టాలని సూచించారు. సమ్మె విరమించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పోశెట్టి, శ్రీనివాస్ నాయక్, ఇతర కార్యవర్గ సభ్యులు, ఐకేపీ వివోఏ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదింటికాల సహకారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్** 1 డిచ్ పల్లి మండలం లింగసముద్రం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా సొంతింటి కలలో నెరవేరుతున్నాయని గ్రామ సర్పంచ్ గంగొల్ల గోవర్ధన్ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించిన గృహప్రవేశాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ సూర్యప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశాలు చేసిన కుటుంబ సభ్యుల నూతన గృహాలను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం అందించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ళ ప్రతి అర్హుడు కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్య ప్రకాష్, గ్రామ సర్పంచ్ గవర్ధన్ ఉప సర్పంచ్ చిన్నోళ్ల గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రజత్ కుమార్ వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు పార్టీ, అంగన్వడి టీచర్, ఆశ వర్కర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మాజీ సర్పంచులను తెల్లవారుజామున అరెస్ట్ చేసిన పోలీసులు



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 1** డిచ్పల్లి మండలంలోని బర్దిపూర్ కొత్తపేట ధర్మారం రాంపూర్ తదితర గ్రామాల మాజీ సర్పంచులను తెల్లవారుజామున ఐదు గంటలకు పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. సుమారు ఐదు గంటల పాటు నిర్బంధనం చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రొసీడింగ్ లను తీసుకుని అప్పులు చేసి మరి గ్రామాల అభివృద్ధికి కృషి చేశామని ప్రభుత్వం మారిన తర్వాత చేసిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాతం చూపిస్తున్నదని కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికే నిధులను విడుదల చేస్తూ పార్టీలో లేని వారికి బకాయిలను ఇవ్వకుండా ప్రభుత్వానికి నిలదీయడానికి వెళుతున్న సమయంలో అక్రమ అరెస్టులు చేసి నిర్బంధం చేయడం ఎంతవరకు సమంజసం అని తమకు రావలసిన డబ్బులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధిలో తమ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు చేసి రోడ్డు నా పడ్డామని ఇకనైనా ప్రభుత్వం గుర్తించి తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలనీ లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి మండల మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటితో పేదల కల సాకారం.

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్.



**రెంజల్, జూన్ 01(ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలలు నెరవేరుతున్నాయని సాటాపూర్ సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ అన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాలను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతంగా కొనసాగిస్తోందన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, వార్డు మెంబెర్స్ గోసం గంగాధర్, అశోక్,గ్రామస్థులు కంఠం గంగారాం,కుర్మా సాయిలు, శ్రీకాంత్,అనిల్,సంతోష్,పోశెట్టి, రాకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ శిరీష మహిపాల్



**ఇందల్వాయి (ప్రజా జ్యోతి ) జూన్. 1** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తాండ పరిధిలో ఎమ్మెల్యే ఆదేశానుసారం పేదల కోసం ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ సర్పంచ్ లావణ్య శిరీష్ , మైపాల్ తెలిపారు ఉప సర్పంచ్ రజిత సుధర్ చేతుల మీదుగా గృహాల ప్రారంభోత్సవం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సర్పంచ్ లవడియా శిరీష మైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు. ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల ఆశయాలు సౌకర్యమే అని తెలిపారు. పేదల సంక్షేమం వారి కలల సాధనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. అనంతరం లౌడియా పీరు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ గృహాల వల్ల లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయని అన్నారు పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు పంచాయతీ కార్యదర్శి జిపిఓ ఇతర ప్రజాపతి నిధులు పాల్గొన్నారు

## కొండాపూర్ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం




**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 1** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు కార్యక్రమంలో ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రతి పేదవాడికి వరంగా మారిందని కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అనూష సర్పంచ్ మానస శ్రీధర్, ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కిషోర్ గౌడ్,నల్ల బుచ్చన్న, గౌస్ ఉద్దీన్, వార్డు సభ్యులు వీడిసి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కు ఘనంగా సన్మానం



-- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో

**రామారెడ్డి జూన్ 01 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పర్యటనలో భాగంగా నూతన ఇందిరమ్మ గృహాల పర్యవేక్షణ అనంతరం ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం ఆవరణలో సంఘ సభ్యులతో ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పందుల గోపి, ఉపాధ్యక్షుడు పటేల్ సాయిలు, నర్సింలు, లింబాద్రి, రవి,బిపట్ సురేష్, ఉస్కే కాంత్, ఉస్కే బాలరాజు, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక



**రామారెడ్డి,జూన్ 01 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని గిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) విద్యార్థి నాయిని అభిలాష్ త్రిబుల్ ఐటీలో సీటు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. పదో తరగతి పరీక్షల్లో 565 మార్కులు సాధించిన అభిలాష్‌కు త్రిబుల్ ఐటీ సీటు లభించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆనంద్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందిస్తూ అతని కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్నయ్యతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది అభిలాష్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్



**మాచారెడ్డి జూన్ 01. (ప్రజాజ్యోతి)** మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండాలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు గజ్యా నాయక్ తండా లో సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్ ప్రారంభించినారు ఇట్టి కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ దర్శన్, మరియు వార్డ్ మెంబర్స్ నరేష్, బాబా ఖాన్, లావణ్య, మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# తూకం వేసి నాలుగు రోజులు.. ధాన్యం తరలింపులో జాప్యం



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 1**దనిజాంసాగర్ మండలం ఆరేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీల కొరత తీవ్ర సమస్యగా మారింది. కేంద్రంలో ధాన్యం తూకం వేసి నాలుగు రోజులు గడిచినా ఇప్పటివరకు మిల్లులకు తరలించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరేడు, చిన్న ఆరేపల్లి, పెద్ద ఆరేపల్లి గ్రామాలకు ఒకే కొనుగోలు కేంద్రం ఉండటంతో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి.ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన రైతులు రోజూ కేంద్రం చుట్టూ తిరుగుతూ అధికారుల స్పందన కోసం ఎదురుచూస్తున్నారు. లారీల కొరత కారణంగా తరలింపు ప్రక్రియ నిలిచిపోవడంతో కొంతమంది రైతులు నష్టపోతామనే భయంతో తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించినట్లు తెలిపారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎప్పుడైనా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి నాణ్యత కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అదనపు లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామంలో సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాలు

**సిరికొండ ( ప్రజా జ్యోతి )**జూన్ 1 సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామపంచాయతీ పరిధిలో గల తొమ్మిది మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సామూహిక గృహ ప్రవేశాల ను విజయవంతం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ పిట్ల వనిత, ఉపసర్పంచ్ తలకట్ల రాములు,స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం సువర్ణ , పంచాయతీ కార్యదర్శి మాలవత్ రాజు గారు వార్డ్ మెంబర్లు నవ్య గోపి చిట్టిబాబు పుష్ప నవీన్ మరియు కిసాన్ కేతు అధ్యక్షులు గాదరి నర్సారెడ్డి అలాగే ఇందిరమ్మ కమిటీ మెంబర్లు అయినా భూమయ్య గారు రమేష్ మరియు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# మానవత్వం చాటిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

మార్గమధ్యలో ఆగి.. రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే

మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచన



**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి )** జూన్ 1నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మానవత్వం చాటుకున్నారు. సోమవారం సాయంత్రం మోపాల్ మండలంలో కార్యక్రమం ముగించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తున్న మార్గమధ్యలో బోర్గం (పీ) వద్ద రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారు. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకొని .. తన వాహనాన్ని ఆపి క్షతగాత్రులను పలకరించారు. ఈ మేరకు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు

# వ్యవసాయ భూసాంద్రత పెంచుకోవాలి

వరి కొయ్యలు కాలుస్తే జరిమానా తప్పదు

ఏవో భాను శ్రీ



**రామారెడ్డి జూన్ 01 (ప్రజా జ్యోతి)** వరి కొయ్యలను కాల్చవద్దు అని రామారెడ్డి మండల ఏవో భాను శ్రీ ప్రకటన ద్వారా తెలిపారు.పొలాల్లో వరి కొయ్యలు, ఇతర అవశేషాలు తొలగించడం కోసం రైతులు వాటికి మంటలు పెట్టి కాల్చడం వల్ల నేలలో ఉన్న సాగుకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, ఇతర జీవ పోషకాలు నశించి భూమి నిస్సారం అవుతుంది. ఆ తర్వాత ఎన్ని రకాల ఎరువులు వేసిన మొక్కకు అందదు, దీంతోపాటు వారి ప్రాణాలకు సైతం ముప్పు జరిగే అవకాశాలు ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాలో ఓ రైతు తన పొలంలో వరి కొయ్యలకు నిప్పంటించారు. మంటలు ఇతరుల పొలాల్లోకి వెళ్తుంటే ఆర్పే ప్రయత్నంలో సజీవ దహనం అయ్యారు. అది చూసిన ఆయన భార్య స్పృహ తప్పి పడిపోయి ఆసుపత్రిలో మృతి చెందారు. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో వరి కోయలకు నిప్పు పెట్టి ఆర్పే ప్రయత్నంలో ఊపిరాడక ఓ రైతు ప్రాణాలు కోల్పోయారు. అగ్ని ప్రమాదాలు సంభవించి రైతుల వ్యవసాయ సామాగ్రి నష్టం జరుగుతుంది. పైగా వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. జీవో నెంబర్ 27 తేదీ 10.07.2017 ప్రకారం సాధారణ వ్యర్థాలు కాల్చితే 5000 రూపాయలు భారీ వర్దాలకు నిప్పు పెడితే 25,000 రూపాయలు గ్రామపంచాయతీ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు జరిమానా వేస్తారు. అందుకే రైతులు ఇలాంటి సులభమైన మార్గాలు ఎంచుకోకుండా పంట అవశేషాలను నేలలోనే కలియదున్నాలి. అలా చేయడం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుంది. రసాయన ఎరువుల వాడకం తగ్గి పెట్టుబడి ఖర్చు కూడా కలిసి వస్తుంది. రైతులు చైతన్యవంతమైనప్పుడే పర్యావరణాన్ని కాపాడుకుని భూసాంద్రత పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

# సమ్మర్ ఫుట్ బాల్ సూపర్ లీగ్ మ్యాచ్ నిర్వహణ





**రామారెడ్డి జూన్ 01 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి లో నిర్వహిస్తున్న సమ్మర్ ఫుట్బాల్ క్యాంప్ లో భాగంగా 7ఎ సైడ్ రామారెడ్డి సూపర్ లీగ్ (ఆర్ ఎస్ ఎల్) నిర్వహించడం జరిగింది. ఈ టోర్నీ లో జూనియర్ 6 టీమ్స్ ఢ సీనియర్ 6 టీమ్స్ తీసుకోవడం జరిగింది. ప్రతి టీం ను ఒక్కక్క ఫ్రాన్సైజర్ తీసుకోవడం జరిగింది. టీమ్స్ జూనియర్స్ లో ఫ్యాన్సైజర్స్ ఓనర్స్ 1. నవీన్ మెడికల్, క్రాస్ ఫీల్డ్ కింగ్స్ 2. స్టార్ ఫుట్ బాల్ క్లబ్, 3. ఓం ఆడియో 4. కింగ్స్ వారియర్స్ 5. జేసీబి వారియర్స్ 6.రోర్స్ ఆఫ్ మహిపాల్.అలగే సీనియర్స్ ఫ్యాన్సైజర్స్ 1. పర్శు పవర్ స్ట్రైకర్ 2. నవీన్ క్రాస్ ఫీల్డ్ కింగ్ 3. ఓం ఆడియోస్ 4. స్టార్ ఫుట్ బాల్ క్లబ్ 5.మిల్కా మిరాకిల్స్ 6. రావుఫ్ రైజర్స్ టీమ్స్ నీ ఈ టోర్నీ లో తీసుకోవడం జరిగింది. జూనియర్ భాగంలో ఓం ఆడియోస్ విజేతగా నిలిచింది.సీనియర్స్ భాగంలో ఫైనల్స్ రావుఫ్ రైజర్స్ ఢ పర్శు పవర్ స్ట్రైకర్ చేరుకోగా హోరాహోరిగా జరిగిన ఫైనల్స్ లో రావుఫ్ రైజర్స్ రన్నర్ గా నిలవగా పర్శు పవర్ స్ట్రైకర్ విజేతగా నిలవడం జరిగింది. విజేత గా నిలిచిన పర్శు పవర్ స్ట్రైకర్ ఫాన్సైజర్ పరశురాం మాట్లాడుతూ..టీం విజేత గా నిలవడాని మాయొక్క టీమ్ మెంబెర్స్, కెప్టెన్ లక్ష్మన్ (బుచ్చి) అలాగే కోచ్ రేకుల బాల్ రాజు ముఖ్య పాత్ర వహించారు. అని హర్షం వ్యక్తం చేశారు.

# పదేళ్ల సేవ అనంతరం చందూర్ కు బదిలీ

## రైతులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఏ ఈ ఓ ప్రకాష్ గౌడ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 1** సింగల్ వై మండల కేంద్రంలోని ఇందులో క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా (ఏఈవో ) గత పది సంవత్సరాలుగా సేవలందించిన ప్రకాష్ గౌడ్ చందురుకు బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన క్లస్టర్ పరిధిలోని రైతులు ప్రజాప్రతినిధులు సహకార సంఘం సిబ్బంది మీడియా మిత్రులు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదేళ్ల సేవా కాలంలో అందరూ అందించిన సహకారం మరువలేనిదని. రైతుల అభివృద్ధి కోసం కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికి తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ఇంతకాలం తనకు అండగా నిలిచిన క్లస్టర్ ప్రజలకు ప్రేమ పూర్వక అభివాదాలు తెలియజేశారు. అలాగే తన స్థానంలో కొత్తగా ఏఈఓ గా బాధ్యతలు స్వీకరించనున్న బి అపూర్వకు హృదయపూర్వక స్వాగతం పలికారు ఆమె నాయకత్వంలో ఇందల్వాయి క్లస్టర్ రైతులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రజాప్రతినిధులు సహకార సంఘం సిబ్బంది మీడియా మిత్రులు ప్రకాష్ గౌడ్ అందించిన సేవలను కొనియాడుతూ ఆయన భవిష్యత్తు బాధ్యతలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న బి అపూర్వక 8977768049.స్వాగతం పలుకుతున్న తమ పూర్తి సహకారం అందిస్తామని ఆయన అన్నారు

# పిడుగుపాటుకు యువతి మృతి.

తడపాకల్ గ్రామంలో విషాదం



**ఏర్గట్ల ప్రజా జ్యోతి, జూన్ 1**: మండలంలోని తడపాకల్ గ్రామంలో సోమవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. పొలంలో కూలి పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురైన ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తడపాకల్ గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన తాతల్ల సునీత (28) వరి చేనులో కూలి పనులకు వెళ్లింది. వరి పంటకు ఎరువులు చల్లుతున్న సమయంలో మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఈ క్రమంలో సునీత పిడుగుపాటుకు గురై తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న గ్రామస్తులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మృతురాలికి భర్త సతీష్, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న సునీత ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

వ్యవసాయ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సునీత మృతితో గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పేదింటికాల సహకారం ఇందిరమ్మ ఇల్లుల ప్రారంభోత్సవం



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 1** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా సొంతింటి కలలో నెరవేరుతున్నాయని ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి అన్నారు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించిన గృహప్రవేశాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన గృహప్రవేశాలు చేసిన కుటుంబ సభ్యుల నూతన గృహాలను సందర్శించి వారికి శు భాకాంక్షలు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం అందించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ళ ప్రతి అర్హుడు కుటుంబానికి సొంతింటి కలను ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద్ర లాత శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు తలారి హేమంత్, వేల్పూర్ గంగారెడ్డి కోమిటి గంగాధర్, బుక్య గంగాధర్ వెల్మ భానుచందర్, జాన్కంపేట్ భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి అంత్యక్రియలో పాల్గొన్న : ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 1** సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి తండ్రి బాకారం రాములు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినందున ఆయన స్వగ్రామం తాళ్లరామడుగులో సోమవారంనిర్వహించిన అంత్యక్రియలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు రాములు భౌతికయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు అంత్రక్రియలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హదన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కాటుపల్లి నాగేష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, పాటు ఆయా గ్రామ సర్పంచులు మండల కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి, బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం

## అన్నారం గ్రామంలో లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమం

## ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ ముత్యాల రవీందర్



**కామారెడ్డి రూరల్ జూన్ 1 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని, సొంత ఇంటి కల నెరవేరడం ద్వారా వారి జీవితాల్లో భద్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారం గ్రామ సర్పంచ్ ముత్యాల రవీందర్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని రాజంపేట మండలంలోని అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి కొత్త ఇళ్లలోకి ఆనందోత్సాహాల నడుమ ప్రవేశించారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. సొంత ఇంటి కల సాకారం కావడంతో పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్యాల రవీందర్ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గతంలో అద్దె ఇళ్లలో, తాత్కాలిక నివాసాల్లో జీవించిన కుటుంబాలు నేడు సొంత ఇంటిలో గృహప్రవేశం చేయడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక మార్పులకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబం సురక్షితమైన గృహంలో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆ దిశగా ఒక కీలక కార్యక్రమంగా నిలుస్తోందన్నారు. గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూసిన తమ కల నేడు నిజమైందని ఆనందం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇల్లు నిర్మించుకోలేకపోయామని, ప్రభుత్వం అందించిన సహకారంతో తమ కుటుంబానికి శాశ్వత నివాసం లభించిందని పేర్కొన్నారు. తమ పిల్లల భవిష్యత్తుకు ఇది ఒక భరోసాగా నిలుస్తుందని తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా గృహవసతి లేని కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి పథకాలు మరింత విస్తృతంగా అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు ముత్యాల శ్రీశైలం, శ్యాంసుందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షురాలు స్వరూప, ప్రతాప్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తంగా అన్నారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా సాగి, పేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త ఆనందాలను నింపింది. సొంత ఇంటి కలను సాకారం చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ర్యాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

## 40 నిరుపేద కుటుంబాలకు నూతన గృహాల అందజేత

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం:

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి



**కామారెడ్డి రూరల్, జూన్ 1 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటిని అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం భిక్నూర్ మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నూతనంగా నిర్మించిన 40 గృహాలను ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నూతన గృహాలలోకి ఆనందోత్సాహాల మధ్య ప్రవేశించారు. ప్రత్యేక పూజలు, మంగళహారతులు, సంప్రదాయ కార్యక్రమాలతో గృహప్రవేశ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్త ఇంటి తాళాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవితం అందించడంలో సొంత ఇంటి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో, తాత్కాలిక గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇళ్లు లేని కుటుంబాలకు పక్కా గృహాలను నిర్మించి అందించడం ద్వారా వారి జీవితాల్లో ఆర్థిక, సామాజిక భద్రత పెరుగుతోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రతి కుటుంబం సురక్షితమైన గృహంలో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆ దిశగా ఒక గొప్ప ముందడుగుగా నిలిచిందని తెలిపారు. నూతన గృహాలను పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ తమ జీవితంలో ఇది మరపురాని రోజు అని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నేడు నిజమైందని, ప్రభుత్వం అందించిన ఈ సహాయాన్ని జీవితాంతం మరిచిపోలేమని భావోద్వేగంతో తెలిపారు. కొత్త ఇంటిలో అడుగుపెట్టడం ద్వారా తమ కుటుంబాలకు భవిష్యత్తుపై మరింత భరోసా ఏర్పడిందని అన్నారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పేదల సంక్షేమం కోసం ఇలాంటి పథకాలు మరింత విస్తృతంగా అమలు చేయాలని కోరారు. ర్యాగట్లపల్లి గ్రామంలో ఒకేసారి 40 కుటుంబాలకు నూతన గృహాలను అందించడం గ్రామ అభివృద్ధి చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచిపోతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఆర్వో, ఎంపీడీవో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, జిల్లా కార్యదర్శి లింగాల రాజబాబు గౌడ్, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. మొత్తంగా ర్యాగట్లపల్లి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా సాగి, 40 నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త వెలుగులు నింపింది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణ లో అందరు భాగస్వాములు కావాలి

## నూతన ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణ

## ఎమ్మెల్యే మదన్మోహన్ రావు




**రామారెడ్డి జూన్ 01 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం లో పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. వనమహోత్సవ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలి. అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా ప్రజలందరూ చురుకుగా భాగస్వాములు కావాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం రామారెడ్డి మండలంలోని రామారెడ్డి, గిద్ద గ్రామాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లా నిర్మాణాల పర్యవేక్షణను పరిశీలించారు. తదుపరి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 1 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, వనమహోత్సవ మొక్కలు నాటే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా కామారెడ్డి డివిజన్ అటవీ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల అటవీ ప్రాంతం ఉందని, అందులో అనేక రకాల వృక్షజాలం, వన్యప్రాణులు ఉన్నాయని తెలిపారు. ఇటీవల పెద్దపులి కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించినట్లు పేర్కొన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని, వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఇంటింటా మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం లెమన్ గ్రాస్, కలబంద, ఇన్సులిన్ మొక్కలు తదితర ఔషధ మొక్కలను ప్రదర్శిస్తూ వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అలాగే మోదుగ విస్తరాకులు, ఇప్ప పూల సేకరణ ద్వారా టీ, ఇప్ప లడ్డూలు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి గ్రామీణ మహిళా సంఘాలకు ఉపాధి, ఆదాయ వనరులు కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచుల తో రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, డోకి లచ్చయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మొగుళ్ల ప్రవీణ్ గౌడ్, సరిత, మండల ఏవో భాను శ్రీ, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ గుప్తా, ఎస్సై పి.రాజశేఖర్, మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, అటవీ శాఖ అధికారులు ముబాషిర్, మమత, ఫరూక్, వేదాంతాచారి, శ్రీనివాస్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావూఫ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధులు రంగు రవీందర్ గౌడ్, అమ్ముల పశుపతి, తూర్పు రాజు, ఈసన్నపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 01. (ప్రజాజ్యోతి)** సోమవారం నాడు ఫిర్యాదుదారుడు నడవలేని స్థితిలో ఉండి జిల్లా పోలీస్ కార్యాలయంలోని రిసెప్షన్ ముంగట కూర్చుని ఉండగా జిల్లా ఎస్పీ గమనించి, స్వయంగా వారి దగ్గరకు వెళ్లి వారి వివరాలు తెలుసుకొని వారి ఫిర్యాదును స్వీకరించడం జరిగింది. అనంతరం సంబంధిత అధికారికి తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది.

## ఘనంగా సామూహిక ఇందిరమ్మ ఇండ్ల ప్రవేశాలు

బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 1



బీబీపేట మండలం తో పాటు వివిధ గ్రామాలలో సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల ను ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయడం జరిగింది. మండలంలోని 370 ఇల్లు రావడం జరిగింది . అందులో ఈరోజు వరకు 310 లు వివిధ రకాల స్టేజిలో కలవు. ముఖ్యంగా 184 స్లాబులు 24 ఇండ్లు పూర్తిస్థాయిలో పని పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయబడడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో మొదటి విడత సామూహిక గృహప్రవేశం జరుపడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ప్రభుత్వం తరఫున 5 లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారుడికి ఇవ్వడం జరిగింది. కావున మిగతా వారందరూ కూడా త్వరలో పూర్తి చేయాల్సిందిగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ ఊప్పుల సద్విక సాయి, ఉప సర్పంచ్ చెందుపట్ల ప్రశాంత్, వివిధ వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ యోజన కింద పవర్ ప్లాంట్ ఏర్పాటు.



**నాగిరెడ్డిపేట్, జూన్ 1(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని వి.సురేష్ రెడ్డి తన ఇంటిపై ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసి సోలార్ పవర్ ప్లాశీట్ ఏర్పాటు చేశారు. తన ఇంటిపై 3 కేవీ విద్యుత్ ను ఉత్పత్తిని చేసే పవర్ ప్లాంట్ గాను కేంద్ర ప్రభుత్వం ఈ పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద సబ్సిడీని అందజేసింది. ఈ పథకం ద్వారా 2 కేవీల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి 60 వేల రూపాయల సబ్సిడీని అందించనుంది. అలాగే 3 కేవీల ఉత్పత్తి కోసం 78 వేల రూపాయల సబ్సిడీని అందించనున్నారు.

గ్రామానికి చెందిన సురేష రెడ్డి సోలార్ రూఫ్ టాప్ ద్వారా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తిని సోమవారం సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పెద్ద పెద్ద ఇళ్లు ఉన్న వారు సురేష్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా గృహానికి విద్యుత్ వాడుకొని మిగత మిగులు విద్యుత్ ను ట్రాన్స్ కో విద్యుత్ సంస్థకు విక్రయించి ఆదాయం పెంచుకోవచ్చని అన్నారు. ముఖ్యశీగా పర్యావరణశీ కాలుష్యం ఉండదని స్పష్టం చేశారు. అందుకు గాను గ్రామస్తులు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ప్రారంభం

**గూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా గృహప్రవేశ కార్యక్రమం పాల్గొన్న సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి**



**కామారెడ్డి రూరల్, జూన్ 1 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమాలు జూన్ 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా, మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోనూ నిర్వహించిన ఈ కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్, కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన గృహాల్లోకి ప్రవేశిస్తున్న లబ్ధిదారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వేదమంత్రాల నడుమ, మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించిన గృహప్రవేశ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక, ఆనందభరిత వాతావరణాన్ని సృష్టించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆశాకిరణంగా మారిందని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు.

కొత్త ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సొంత ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి కొత్త జీవితాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది తమ జీవితంలో మరపురాని రోజుగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

గృహప్రవేశం సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండి అశోక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగీత, వార్డు సభ్యులు చిన్న గంగా గౌడ్, ఉమ పాతిరెడ్డి, తెడ్డు రమేష్, ప్రభాకర్ రెడ్డి, భూపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని, పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని నాయకులు పేర్కొన్నారు. గూడెం గ్రామంలో నిర్వహించిన ఈ గృహప్రవేశ కార్యక్రమం అత్యంత విజయవంతంగా, ప్రజల హర్షధ్వానాల మధ్య ఘనంగా ముగిసింది.

# జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు -- 87 మందిపై కోర్టు శిక్షలు

**మొత్తం ?99,000/- జరిమానా విధింపు**

**13 మందికి జైలు శిక్షలు విధింపు**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 01. (ప్రజాజ్యోతి)** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ప్రజల ప్రాణాలను రక్షించడం లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.సోమవారం జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి మొత్తం 87 మందిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి కలిపి ?99,000/- జరిమానా విధించింది. అదనంగా 13 మందికి జైలు శిక్షలు విధించగా, అందులో ఇద్దరికీ ఒక రోజు, 10 మందికి రెండు రోజుల పాటు, ఒక వ్యక్తికి మూడు రోజుల పాటు జైలు శిక్ష విధించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, "ప్రతిరోజూ మీరు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మీ కుటుంబ సభ్యులు చెప్పే 'జాగ్రత్తగా వెళ్లండి' అనే మాటలో మీపై ఉన్న ప్రేమ, మీరు క్షేమంగా తిరిగి రావాలనే ఆశ దాగి ఉంటుంది. అయితే రోడ్డుపై చేసే ఒక చిన్న అజాగ్రత్త ఆ కుటుంబాన్ని జీవితాంతం విషాదంలోకి నెట్టివేస్తుంది. రోడ్డు ప్రమాదం అనేది కేవలం ఒక సంఘటన కాదు... అది ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి మౌనం, ఒక చిన్నారి జీవితాంతం మిగిలే బాధ. క్షణిక ఆనందం కోసం మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మీతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దు" అని తెలిపారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవని, ఇది వ్యక్తిగత భవిష్యత్తు మరియు కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

**ఎన్ హెచ్ ఎం జేఏసీ మదన్‌మోహన్‌రావుకు అందజేత**





**రామారెడ్డి జూన్ 01 (ప్రజా జ్యోతి)** ఎన్‌హెచ్‌ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్‌హెచ్‌ఎం జేఏసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి సుమన్ నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. ప్రధానంగా...!

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజేషన్ చేయాలని,సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 100% గ్రాస్ శాలరీ అమలు చేయాలని,పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని,జి.ఓ.1195 ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు బదిలీ చేసే ప్రక్రియను పునఃపరిశీలించాలని, ప్రతి నెల మొదటి తేదీకే వేతనాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని,కేంద్ర ఎన్‌హెచ్‌ఎం నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ మరియు 8% లాయల్టీ బోనస్ ఇవ్వాలని,మహిళా ఉద్యోగులకు 180 రోజుల పూర్తి వేతనంతో ప్రసూతి సెలవులు కల్పించాలని, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి మరణి స్తే కుటుంబ సభ్యులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమదన్‌మోహన్‌రావు ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా విన్నారని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

తాళ్లపల్లి సుమన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఎన్‌హెచ్‌ఎం జేఏసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు, వెంకటరమణ, శ్రీహరి, శ్రీధర్,జ్యోతి, మంజుల, మహేశ్వరి, లింబమ్మ, స్వాతి, వివిధ విభాగాల ఉద్యోగులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మలింగేశ్వరా ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కుంట రాఘవరెడ్డి



**నాగిరెడ్డిపేట్,జూన్1(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మరకత ఆత్మలింగేశ్వరా ఆలయ నూతన కమిటీని సోమవారం గ్రామస్థుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా కుంట రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బాల్ రెడ్డి, సెక్రటరీగా రాజేశ్వర్ రెడ్డి,కోశాధికారిగారామ గౌడ్, ఆడిటర్ గా ఉత్తమ్ రెడ్డి సలహాదారులుగా జాంపాటి నారాయణరెడ్డి,కమిటీ సభ్యులుగా రమేష్, వసంత్ రెడ్డి కుమ్మరి మధు,నాయి కోటి ఈశ్వర్ ,ఆవుసుల సుదర్శన్ కోడూరు ఈశ్వరయ్య, నాగరాజులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రాఘవరెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి

## జూన్ 5కల్లా వరిధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి

-లేదంటే రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం



**నాగిరెడ్డిపేట్,జూన్1(ప్రజాజ్యోతి);** జూన్ 5కల్లా కోనుగోలు కేంద్రంలోని వరిధాన్యంను కొనుగోళ్లు చేయాలనీ లేదంటే రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియటర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్నీ కష్టాలేనని, సర్కారు నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగడం లేదని విమర్శించారు.ధాన్యం కోనుగోలు కేంద్రాలకు తరలించి రెండు నెలలు గడుస్తున్నా నేటికీ సగం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తక్షణమే తరలించి రైతులకు న్యాయం చేయాలనీ వారు పేర్కొన్నారు. జూన్ 5వ తేదీలోగా మంత్రులు,ఎమ్మెల్యేలు పర్యటించిన కోనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసినట్లయితేతే మేము బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేస్తాం లేనియెడల 6వ తేదీన రైతుల సమక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,నాయకులు రాజీరెడ్డి, మోతే శ్రీనివాస్, యాదగిరి, అంజయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మదనమోహన్ రావు అభివృద్ధి పర్యటన

--నూతన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





**సదాశివనగర్, జూన్ 01 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. పర్యటనలో భాగంగా నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. తదనంతరం సదాశివనగర్ మండల కేంద్రం తో పాటు కుప్రియల్, తిరుమన్ పల్లి, గ్రామాల్లో నూతన గృహప్రవేశాలు పర్యవేక్షణ పలు అభివృద్ధి పనులపై పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. కామారెడ్డి జిల్లా మాజీ సేవాదళ్ అధ్యక్షులు లింగాగౌడ్. మాజీఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల భాగయ్య. ఏం సి చైర్మన్ సంగ్య నాయక్. మాజీ ఎంపీపీ గదారి శ్రీనివాస్ రెడ్డి. వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు ఇందిరమ్మ కమిటీ సభ్యులు



**కామారెడ్డి రూరల్, జూన్ 1 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహప్రవేశ కార్యక్రమాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లబ్ధిదారులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త ఇళ్లలోకి ప్రవేశించారు.

ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అభినందనీయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లోకోటి యమునాబాయి, చెట్టుకూరి అశోక్, పల్వంచ మనవ్వ, కనుకంటి సాయిలు, దుబ్బాక స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ఈ పథకాన్ని గ్రామస్తులు అభినందించారు.

# ధర్మరావుపేట్ లో అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం -- సర్పంచ్ ఉమర్ ప్రజాప్రతినిధుల హర్షం



సదాశివనగర్, జూన్ 01 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మితమైన గృహాల గృహప్రవేశ కార్యక్రమం సదాశివనగర్ మండలంలోని ధర్మరావుపేట్ గ్రామంలో సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరణలు చేయగా, లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య కొత్త ఇళ్లలోకి ప్రవేశించారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాల కల నెరవేరడంతో గ్రామంలో సంతోషం వెల్లివిరిసింది.

గృహప్రవేశ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊమర్, ఉపసర్పంచ్ అశోక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తోందని అన్నారు. ఒక కుటుంబానికి సొంత ఇల్లు ఉండటం అనేది కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గతంలో అద్దె ఇళ్లలో, తాత్కాలిక గుడిసెలలో నివసించిన అనేక కుటుంబాలు ఇప్పుడు సొంత గృహాల్లోకి ప్రవేశించడం ఎంతో ఆనందకర విషయమని అన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని పేర్కొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి, సంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. కొత్త ఇంటిలో అడుగుపెడుతున్న కుటుంబాల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ తమ జీవితంలో ఇదొక మరపురాని రోజు అని, సొంతింటి కలను నిజం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్, పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, వృద్ధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ ప్రజలు మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. సొంత ఇంటి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమలాంటి కుటుంబాలకు ఈ పథకం ద్వారా కొత్త జీవితం లభించిందని పేర్కొన్నారు. ధర్మరావుపేట గ్రామంలో నిర్వహించిన ఈ గృహప్రవేశ కార్యక్రమం గ్రామ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిపోతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

మొత్తంగా ధర్మరావుపేట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత విజయవంతంగా సాగి, లబ్ధిదారుల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త ఆనందాలను నింపింది. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# క్యాసంపల్లి గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలతో గ్రామంలో పండుగ వాతావరణం







**కామారెడ్డి, రూరల్ జూన్ 1 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. సొంత ఇంటి కలతో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా శాశ్వత నివాసం కల్పించబడుతుండటంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించగా, కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికల కార్యక్రమాన్ని కూడా గ్రామంలో నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉన్న వివిధ సేవల గురించి అధికారులు ప్రజలకు విస్తృతంగా వివరించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, మహిళా సాధికారత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన జీవితం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఒక మధురమైన ఘట్టమని, ఆ కలను సాకారం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం కావడానికి ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

కొత్త ఇళ్లలో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఎన్నో సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో లేదా తాత్కాలిక నివాసాల్లో జీవించిన తమ కుటుంబాలకు ఇప్పుడు శాశ్వత నివాసం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త ఇళ్లలోకి ప్రవేశించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను అధికారులు తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి అర్హులైన వ్యక్తికి సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో హెప్సిబా రాణి, ఎంపీఓ త్రివేద్, గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ గ్రామ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నర్సింగరావు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. క్యాసంపల్లి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు, ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికల కార్యక్రమం విజయవంతంగా సాగి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకువచ్చే ఇందిరమ్మ ఇళ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, ప్రజా భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్న తెలంగాణ అభివృద్ధి పథంలో ఇటువంటి కార్యక్రమాలు మరింత ప్రేరణగా నిలుస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు

# బదిలీపై వెళ్తున్న ఏఈఓ కు ఘనసన్మానం

**సదాశివనగర్, జూన్ 01 (ప్రజాజ్యోతి)** వ్యవసాయ శాఖలో ఏ ఈ ఓ గా ఎనలేని సేవలందించి బదిలీపై వెళ్తున్న శ్రీలక్ష్మి కి తిమ్మాజీ వాడి గ్రామపంచాయతీ ఆఫీసులో తరపున సర్పంచ్ నందిపేట భవాని, ఉప సర్పంచ్ జింజల్కర్ రవీందర్ రావు. ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు గ్రామ కార్యదర్శి శ్రీలేఖ. జిపిఓ రుణదీప్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఇస్రోజీవాడి గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పనకు సన్మానం

ఆరు సంవత్సరాల సేవలకు గ్రామ ప్రజల ఘన నివాళి



**కామారెడ్డి రూరల్, జూన్ 1 (ప్రజాజ్యోతి)**: కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన బదిలీపై రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామానికి వెళ్తున్న సందర్భంగా సోమవారం గ్రామంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు కలిసి ఆమె సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు నాయకులు మాట్లాడుతూ కల్పన గారు గ్రామంలో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పంచాయతీ పరిపాలనలో ఆమె చూపిన చొరవ గ్రామ ప్రజల ప్రశంసలు పొందిందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైన అమలులో కల్పన గారి పాత్ర ఎంతో కీలకమని నాయకులు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక నుండి ఇళ్ల నిర్మాణం, గృహప్రవేశాల వరకు ప్రతి దశలో ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పథకం సక్రమంగా అమలయ్యేలా కృషి చేశారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కూడా గ్రామ ప్రజలకు మార్గనిర్దేశం చేస్తూ మంచి పరిపాలన అందించారని అన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ కల్పన గారు కేవలం ఒక అధికారి మాత్రమే కాకుండా గ్రామ కుటుంబ సభ్యురాలిగా పనిచేశారని అన్నారు. ప్రజల సమస్యలు ఏవైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేసేవారని, గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అందరి ఆదరణ పొందిన అధికారిణిగా ఆమె నిలిచారని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతు, గ్రామంలో ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో కల్పన గారి కృషి ఎంతో ఉందని, ఆమె సేవలు ఇస్రోజీవాడి గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. బదిలీపై కొత్త స్థానానికి వెళ్తున్న ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సన్మానానికి స్పందించిన కల్పన గారు మాట్లాడుతూ ఇస్రోజీవాడి గ్రామ ప్రజలు తనకు ఎప్పటికీ ప్రత్యేకమని అన్నారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందించిన సహకారంతోనే తాను విజయవంతంగా విధులు నిర్వహించగలిగానని తెలిపారు. గ్రామ ప్రజల ప్రేమ, ఆదరణను జీవితాంతం గుర్తుంచుకుంటానని, భవిష్యత్తులో కూడా ఎక్కడ ఉన్నా ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లోకోటి యమునాబాయి, చెట్టుకూరి అశోక్, పల్వంచ మనవ్వ, కనుకంటి చిన్నసాయిలు, దుబ్బాక స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆరు సంవత్సరాలపాటు గ్రామాభివృద్ధికి విశేష సేవలు అందించిన కల్పన గారికి నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో జరిగింది. పలువురు గ్రామస్తులు ఆమెకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించగా, గ్రామ ప్రజలతో ఆమెకు ఉన్న అనుబంధం మరోసారి స్పష్టమైంది. గ్రామానికి చేసిన సేవలకు గుర్తింపుగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల హృదయాలను తాకింది.

## పుష్కరాల తెలంగాణ

## అష్టకష్టాల నుంచి అభివృద్ధి దాకా...

**హైదరాబాద్ :** ఆదిలాబాద్ అడవుల నుంచి ఖమ్మం గుమ్మం దాకా, పాలమూరు పల్లెల నుంచి మెతుకుసీమ గడపల దాకా, ఓరుగల్లు కోటల నుంచి హైదరాబాద్ గల్లీల దాకా వినిపించిన ఆకాంక్ష తెలంగాణ. ఇందూరు, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల ప్రజలు అలుపెరగక పోరాడి సాధించుకున్న గడ్డ ఇది. వందల వేలమంది చావును ముద్దాడి, తమ ఊపిరిని ధారపోసి తెచ్చుకున్న స్వరాష్ట్రం త్యాగాల పునాదిపై నిర్మితమైంది. 'మా కొలువులు మాగ్గావాలె' అనే నినాదం ఉవ్వెత్తున ఎగసి, దశాబ్దాల పాటు రగులుతూనే ఉంది. ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం చివరకు 2014 జూన్ రెండో తేదీన సఫలీకృతమై, భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ ఉద్భవించింది. ఈ సువర్ణ అధ్యాయం వెనుక దాగి ఉన్న కీలక ఘట్టాలను, మైలురాళ్లను స్మరించుకోవడం మన బాధ్యత. నిజాం పాలనలో ఉన్న ఈ ప్రాంతం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్‌గా భారత యూనియన్‌లో విలీనమైంది. అనంతరం 1956 నవంబర్ 1న భాషాప్రయుక్త రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంతో విలీనం చేయబడి ఆంధ్రప్రదేశ్‌లో భాగమైంది. భౌగోళిక, సంస్కృతిక వైవిధ్యం కలిగిన ఈ ప్రాంతం విలీనం కావడం వెనుక ఎన్నో ఆశలు, ఆకాంక్షలు దాగి ఉండేవి. అధికార పంపిణీలో సమ తుల్యత కోసం నాటి మేధావులు పెద్ద మనుషుల ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో జనాభా నిష్పత్తి పాటించాలని, తెలంగాణలో స్థిరపడాలంటే 12 ఏళ్ల నివాస నిబంధన ఉండాలని నిర్ణయించారు. కేబినెట్‌లో 40 శాతం మంత్రి పదవులు తెలంగాణకు కేటాయించడం, ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వారైతే ఉప ముఖ్యమంత్రి తెలంగాణ వారై ఉండాలని కచ్చితమైన షరతులు విధించారు.ఈ ఒప్పందాలు కాగితాలకే పరిమితం కావడం తెలంగాణ సమాజంలో తీవ్రమైన అసహనాన్ని, నిరసనను రేకెత్తించాయి. తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా నిధులు పక్కదారి పట్టడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. వశిష్ట భార్గవ కమిటీ వెల్లడించిన గణాంకాల ప్రకారం 1956 నుంచి 1968 మధ్య కాలంలో రూ. 28.3 కోట్ల తెలంగాణ మిగులు నిధులు ఆంధ్రా ప్రాంతానికి మళ్లించబడ్డాయి. ముల్కీ నిబంధనలను కాలరాస్తూ 4500 మంది ఆంధ్రా ఉద్యోగులు తెలంగాణలో పని చేయడం నిరుద్యోగ యువతను ఆవేదనకు గురిచేసింది. ఈ వివక్షపై 1969లో జరిగిన తొలి దశ ఉద్యమం మర్రి చెన్నారెడ్డి సారథ్యంలో రాజకీయ రూపం దాల్చినా, అది ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఈ వైఫల్యం తర్వాత ఉద్యమ తీవ్రత కొంతకాలం తగ్గినట్లు కనిపించినా, నిప్పురవ్వలు లోలోపల రగులుతూనే ఉన్నాయి.కొత్త శతాబ్దంలో తెలంగాణ ఆకాంక్షలు మళ్లీ ఉధృతమయ్యాయి. 2001లో కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రధాన ఎజెండాగా తీసుకుంది. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జతకట్టినప్పటికీ ఆశించిన ఫలితం రాకపోవడంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి టీఆర్ఎస్ వైదొలిగింది. 2006లో కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి కేసీఆర్ రాజీనామా చేసి, ఉపఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ద్వారా తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి దేశం దృష్టికి తీసుకెళ్లారు.

# ఇస్రోజీవాడిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలతో గ్రామంలో పండుగ వాతావరణం**

**గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్**

**ఉప సర్పంచ్ సిద్ధం స్వామి**

**సెక్రటరీ కల్పన**





**కామారెడ్డి, రూరల్ జూన్ 1 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కలతో ఎదురు చూస్తున్న నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో విశేష ఆదరణ పొందుతోంది. ఈ నేపథ్యంలో కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల ఆనందోత్సాహాలతో గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లను పూలతో, తోరణాలతో అందంగా అలంకరించారు. లబ్ధిదారులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త ఇళ్లలోకి గృహప్రవేశం చేశారు. మహిళలు హారతులు పట్టి, సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాన్ని నిర్వహించగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. కొత్త ఇంటి గడప దాటిన ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై కూడా గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం, గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయడం, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. గ్రామ స్థాయిలో ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, అది కుటుంబానికి భద్రత, గౌరవం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇళ్లులేని కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, పిల్లల భవిష్యత్తుకు కూడా ఇది బలమైన పునాది అవుతుందని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ తమ జీవితంలో ఇది మరపురాని రోజు అని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అద్దె ఇళ్లలో, తాత్కాలిక నివాసాల్లో జీవించిన తమ కుటుంబాలకు ఇప్పుడు సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన సహాయంతో తమ పిల్లలకు భద్రమైన భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ప్రభుత్వానికి, గ్రామ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి పనులపై కూడా చర్చించారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, వార్డు సభ్యులు షేక్ అజిత్, లోకోటి మోహన్‌రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మాధని నవీన్, చేటుకూరి ప్రణీత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్‌రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లోకోటి యమునాబాయి, పల్వంచ మనవ్వ, కనకంటి చిన్నసాయిలు, దుబ్బాక స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, రైతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజమైన పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికల ద్వారా గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇస్రోజీవాడి గ్రామంలో జరిగిన ఈ గృహప్రవేశ కార్యక్రమం ప్రజల హర్షధ్వానాల మధ్య విజయవంతంగా ముగిసింది. పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసిన ఈ కార్యక్రమం గ్రామ చరిత్రలో ఒక మధురమైన ఘట్టంగా నిలిచిపోతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలతో ఇస్రోజీవాడి గ్రామంలో కొత్త ఆశలు చిగురించగా, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగింది. గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులకు దారి తీస్తున్నాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

# గర్గుల్ గ్రామంలో ఘనంగా సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి విశేష స్పందన**





**కామారెడ్డి, రూరల్ జూన్ 1 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో సోమవారం సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కొత్త ఇళ్లలోకి ప్రవేశించారు. మహిళలు హారతులు పట్టి, సంప్రదాయబద్ధంగా గృహప్రవేశ వేడుకలను నిర్వహించగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించిన ఈ అవకాశం వారి జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ స్థాయిలో అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన జీవితం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతను, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని, పేదల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

లబ్ధిదారులు మాట్లాడుతూ తమ జీవితంలో ఇది ఒక చారిత్రాత్మకమైన రోజని పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ అద్దె ఇళ్లలో జీవించిన తమ కుటుంబాలకు ఇప్పుడు శాశ్వత నివాసం లభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ సాయం తమ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సానుకూల మార్పులకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలకు ఇళ్లు, రైతులకు సంక్షేమ పథకాలు, మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్, డీసీసీ కార్యదర్శి రవితేజ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ శంకర్ గౌడ్, కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు భీమ్ రెడ్డి, లింబాద్రి, రాజేష్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు నిస్సి బ్రహ్మాచారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, రైతులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గర్గుల్ గ్రామంలో నిర్వహించిన సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం విజయవంతంగా సాగి ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణాభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికతో పాటు జరిగిన ఈ గృహప్రవేశ వేడుకలు గ్రామ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల మరింత విశ్వాసాన్ని పెంచాయని గ్రామస్తులు పేర్కొన్నారు. గర్గుల్ గ్రామ చరిత్రలో ఈ కార్యక్రమం ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రజలకు పవన్ క్షమాపణ చెప్పాలి

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు

## ఉద్యోగుల నుండి ఈ హెచ్ ఎస్ చందా వసూలు చేయడం మానుకోవాలి

**తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లజాయింట్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్**

**హైద్రాబాద్ :** ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుండి ఒకటిన్నర శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ తిరుగతం ప్రభాకర్ కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో- కన్వీనర్లు ఎస్ దేవేందర్, బత్తుల మురళీధర్ గౌడ్, టి హరి కిషన్ తెలిపారు. సోమవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ స్ట్రగుల్ కమిటీ సమావేశం రాష్ట్ర సమావేశం కమిటీ చైర్మన్ టి ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్లోని రాష్ట్ర కార్యాలయం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు ఎవరు కూడా ఈ హెచ్ ఎస్ చందా ఇవ్వడానికి సుముఖంగా లేరని, ఇది నియమ నిబంధనలకు విరుద్ధమని వారు తెలిపారు. కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాన్ని సార్వజనికం చేయడం అసమంజసమని వారు ఆక్షేపించారు. ఈహెచ్ఎస్ పై పూర్తి స్థాయిలో చర్చ లేకుండా కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల సమ్మతి అని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వర్గాల మనోభావాలకు విరుద్ధంగా, ఉద్యోగుల వాటాగా ఒకటిన్నర శాతం చందా మినహించడం ప్రభుత్వపరంగా జరిగిన పెద్ద పొరపాటని, దానికి ఉద్యోగ వర్గాల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతే నిదర్శనమని వారు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 2006 సంవత్సరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో భావసారుప్యం గల అన్ని సంఘాలతో చర్చించి, విస్తృత సమావేశం ఏర్పాటు చేసి, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక మరియు పెన్షనర్ల మనోభావాలు కనుగుణంగా విస్తృత కార్యవర్గం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. జేఏసీ అంటే ఉద్యోగుల ఆకాంక్షలకు ప్రతిరూపమని, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జేఏసీలు అంటే కేవలం భజన సంఘాలుగా, పాలాభిషేకాలు చేసే సంస్థలుగా స్వార్థపరులు తయారు చేశారని, ఇది అత్యంత విచారకరమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ, నేతలుగా చెలామణి అవుతున్న వ్యక్తులు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడంలో ఘోరంగా వైఫల్యం చెందడం వల్లనే, నేడు రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వానికి ఎప్పుడూ లేనంతగా అగాధం ఏర్పడిందని, దానిని సరైన నాయకత్వం ద్వారా పూర్తిగా తొలగించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి వాస్తవ రూపంలో తెలియజేయడం ద్వారా సమస్యలను అధిగమిస్తామని వారు తెలిపారు. ఈహెచ్ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఇది భవిష్యత్తు తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, ప్రభుత్వం పట్ల ఉద్యోగుల వ్యతిరేకతను తారాస్థాయికి తీసుకుని పోతుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి మెజారిటీ ఉద్యోగుల మనోభావాలను గౌరవించి ఈ హెచ్ ఎస్ చందా మినహించడాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరిన వాణి రెడ్డి

**హైద్రాబాద్ :** బీసీ సంక్షేమ సంఘం ఓబీసీ మహిళా అధ్యక్షురాలు వాణి రెడ్డి నేడు తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరారు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వాణి రెడ్డికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాలకు సమన్యాయం జరగడం జరగాలంటే అది కల్వకుంట్ల కవితతోనే సాధ్యమవుతుందన్నారు .టిఆర్ఎస్ పార్టీ పెట్టి పెట్టిన అణతి కాలంలోనే ప్రజాదరణ పొందిన కల్వకుంట్ల కవిత పార్టీ నేడు ప్రజల్లోకి దూసుకెళ్తుందని పేర్కొన్నారు. ఆమెపై రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆరాభిమానాలను తాను ముగ్ధరాల్ని అయి పార్టీలో చేరినట్లు వాణిరెడ్డి తెలిపారు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వాణిరెడ్డి వ్యక్తం చేశారు.

## చేతకాని ప్రభుత్వం

**హైదరాబాద్ :** తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు."చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు.

ధాన్యం తరలింపులో జరుగుతున్న జాప్యంపై బీజేపీ చేసిన ఆందోళనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. బీజేపీ నిరంతరాయంగా చేసిన నిరసనలు, పోరాటాల వల్లే ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాల్సి వచ్చిందని అన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అంతో ఇంతో కదిలిందని చెప్పారు. రైతుల వద్ద మిగిలి ఉన్న ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీతో పాటు పలువురు కేంద్ర సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు

## నరసరావుపేటలో కృష్ణ 83వ జయంతి వేడుకలు

**సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేద్దాం**

**కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు ఎండి ఫారూఖ్ వెల్లడి**

**నరసరావుపేట** c నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో గల అమ్మనాన్నల ప్రేమాలయం వృద్ధులఆశ్రమంలో పల్నాడు జిల్లా ఌ టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎండి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు మరియు అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.నరసరావుపేట పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ, మా హీరో కృష్ణ స్వర్గస్తులై సుమారు 4 సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఆయన మీద అభిమానం మాత్రం మా మనస్సులో చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అలాగే ఆయన జ్ఞాపకనీ గా నరసరావుపేట పట్టణంలో కూడ ఒక విగ్రహాన్ని వీలయినంత తొందరగానే ఏర్పాటు చేయాలను కుంటున్నట్లు తెలియజేశారు. నరసరావుపేట పట్టణంలో కూడా కృష్ణ సీనియర్ అభిమానులు ఆర్థికంగా స్థిరపడిన వారు చాలామంది ఉన్నారని, కనీసం కొందరు సహకరించిన మనం సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్నీ ఏర్పాటు చేసుకోవటం పెద్ద పనేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమానులు పత్తికొండ వెంకటరావు, బి.కొండలరావు, పద్మాలయవేణు, లింగంగుంట్ల రాములు, షేక్.నబీబాజీ, ఎన్.గోపికృష్ణ, ఫోటోగ్రాఫర్ చిన్నికృష్ణ , మన్నేపల్లిశ్రీనివాసరావు, ఎన్.జయకృష్ణ, షేక్.మీరావలి, దప్పుచంద్ర శేఖర్, కుక్కల పోలు, సాగర్ కె.రమేష్ , ప్రిన్స్ బాషా, బాలస్వామి మరియు ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967